# గాంధీమార్గం

## -నడిమింటి జగ్గారావు

ఆఫీసులో, లంచ్ అవర్‌లో, కొలీగ్స్ అందరం, తెచ్చుకున్న టిఫిన్‌లు తింటూ మట్లాడుకుంటున్నాం. సంభాషణ అన్ని టాపిక్‌లూ కవర్ చేసి చివరికి భవిష్యత్తు మీదికి మళ్ళింది. అందరిలోకీ పెద్ద తలకాయ ఆచారిగారు అంటున్నారు-

''మనుషుల్లో పాపం బాగా పెరిగిపోయిందోయ్ శర్మా. చూస్తూ వుండు, ఇలా మరెంతో కాలం సాగదు. పాపుల్ని మోసీ, మోసీ, ఇక మొయ్యలేక వీళ్ళ భారం తగ్గించుకోడానికే కరువు కాటకాలూ, అతివృష్టి అనావృష్టులూ, భూకంపాలూ, తుపానులూ, వరదలూ సృష్టిస్తుంది భూదేవి. అది ప్రకృతిధర్మం! బ్రహ్మంగారు చెప్పినట్టు ఏదో ఒక రోజు సగానికి సగం భూభారం తగ్గుతుంది.''

''మా బైబిల్‌లో కూడా అదే రాసి వుంది ఆచారిగారూ! ఈ శతాబ్దం చివర్లో, జీసస్ మళ్ళీ వచ్చి పాపులందర్నీ శిక్షిస్తాడనీ పుణ్యాత్ముల్ని రక్షించి తనతో తనలోకం తీసుకుపోతాడనీ రాసి ఉంది. అయితే ఈసారి వచ్చే దైవకుమారుడు శాంతంగా ఉండడట! రౌద్రంగా వ్యవహరిస్తాడట!'' ఎప్పుడూ నిబంధన గ్రంథాన్ని తన బ్యాగులోనే ఉంచుకునే మార్గరెట్ చెప్పింది.

''ఎవరు చెప్పినా ఒకటేనమ్మా! ఒక్కోమతం వాళ్ళం ఒక్కోపేరు చెప్పుకుంటాం. కల్కి అవతారం గురించి వినలేదూ?! కత్తి చేతపట్టి, శ్వేతాశ్వాన్ని అధిరోహించి, అధర్మనిధనం చేసే మా కల్క్యవతారానికీ, రెండోసారి ఉద్భవించే మీ జీసస్‌కీ పోలికలు అక్కడే కనబడతాయి-ఏవంటావు?!''

ఇంతలో శర్మ అన్నాడు. ''ఏమిటో ఆచారిగారూ, అన్ని దేశాలవాళ్ళూ అన్ని మతాలవాళ్ళూ ఈ శతాబ్దం చివరిరోజుల గురించి భయం కల్గించే విధంగానే రాశారు. ఈ శతాబ్దాంతమే యుగాంతం అన్నంతగా వర్ణించి మరీ చెప్తున్నారు. ఫ్రెంచ్ వేదాంతి నోస్ట్రాడమస్ చెప్పాడు. మన పోతులూరి వీరబ్రహ్మంగారూ చెప్పారు'' తనకి తోచినది తనూ చెప్పేశాడు శర్మ.

కొద్దిసేపటి నుంచి ఈ సంభాషణంతా వింటున్న శ్రీనాధ్ అన్నాడు-

''ఇదంతా బోష్ అండ్ నాన్సెన్స్! ఎన్నో వేల యేళ్ళ నించీ సగటు మనుష్యులు ఈ రకమైన భయాలు పడుతూనే ఉన్నారు. రోజులు జరిగిపోతూనే ఉన్నాయి. ప్రళయాలూ రాలేదు, మానవజాతి అంతరించి పోనూ లేదు. ఇదంతా మనిషిలోని భయాల్ని సొమ్ము చేసుకోవడం కోసమూ, తమ తమ మతాల్ని ఇంకా బలంగా ప్రజల మనస్సుల్లో నాటడం కోసమూ, స్వార్థపరులు సృష్టించిన పుకార్లు ఇవన్నీ!'' శ్రీనాధ్ తనని తాను వీరనాస్తికుణ్ణని అభివర్ణించుకుంటూ వుంటాడు.

''అలా కొట్టిపారెయ్యకోయ్ మరీనూ! నీకు నమ్మకం లేకపోవచ్చు. కానీ నమ్మకం ఉన్నవాళ్ళ మాటేమిటి?'' ఆచారిగారు అన్నారు.

''లేకపోతే ఏమిటండీ మీరు? ఎప్పుడో బీ.సీ.నాటి కబుర్లు చెప్తారు? దేవుడు మళ్ళీ పుట్టడమేమిటి? అసలు దేవుడనే వాడు లేనే లేడు!'' శ్రీనాధ్ వాదనకి దిగాడు.

''భలే వాడివే! దేవుడు తనంతట తాను వచ్చేస్తాడనుకున్నావా? తన బదులు, తన అంశ కలిగిన ఓ అవధూతనో ఓ మహాపురుషుణ్ణో సృష్టిస్తాడు. వారు కొన్నాళ్ళు మనుషుల్ని సక్రమమైన మార్గంలో నడిపించి వెళ్ళిపోతారు. అలా అవతరించిన వాళ్ళే వివేకానందుడూ, మార్టిన్ లూథర్ కింగూ, మహాత్మాగాంధీలు, కాదంటావా?''

శ్రీనాధ్ వెంటనే అన్నాడు. ''గాంధీగారైనా ఈనాడు మళ్ళీ జన్మిస్తే ఆయన్ని బ్రతకనిస్తారా, ఆయన మాత్రం బ్రతకగలడా? అహింస, అహింస అంటే వినే రోజులు ఆయనతోటే వెళ్ళిపోయాయి. ఈనాడు హింస, అన్యాయమూ-ఇవే రాజ్యమేలుతున్నాయి. గాంధీ గార్లాంటి వాళ్ళు మళ్ళీపుడితే మాత్రం ఏం చెయ్యగలరు? తమచుట్టూ జరుగుతున్నదంతా చూస్తూ కూర్చోవలసిందే!''

ఈ సంభాషణ వింటున్న నాకు అన్పించింది-అవునూ ఒకవేళ ఈరోజుల్లో గాంధీగారు మళ్ళీపుడితే ఏం చేస్తారు? స్వాతంత్ర్యం మట్టుకు సంపాదించేరు. కానీ తర్వాతికాలంలో దేశం ఏమయింది? కుక్కలు చింపిన విస్తరి అయింది. రాజకీయం పెట్టుబడిదారీతనం, గూండాయిజం-మూడూ మూడు సింహాలుగామారి అశోకుడి ధర్మచక్రాన్ని తమ కిష్టమొచ్చినట్టూ తిప్పుతున్నా యి. ఆ చక్రం కింద పడి నలికిపోతున్నవాడు మాత్రం ఎప్పుడూ సగటు మనిషే!

గాంధీ మళ్ళీ పుడితే మాత్రం ఏం చేస్తారు?!

లంచ్ పూర్తవడంతో అందరం ఎవరి పనుల్లో వాళ్ళం పడ్డాం. సాయంత్రమయింది. రాత్రయింది. తోటి ఉద్యోగులందరూ వెళ్ళిపోయారు. నేనుమాత్రం నా పని ముగించుకుని లేచే సరికి పది! రాత్రి! ఒక్కణ్ణీ బయటికి వచ్చి యింటిముఖం పట్టాను. ఆఖరి బస్సు వెళ్ళిపోయింది. రిక్షాల వాళ్ళు మా యింటి వైపు రామని అన్నారు. ఒక నిట్టూర్పు విడిచి నెమ్మదిగా ఇంటికి నడక సాగించాను.

రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి! అప్పుడప్పుడు ఒక కారో, స్కూటరో వేగంగా వెళ్తున్నాయి. దూరంగా చాకలి వీధిలో కుక్కలు మొరుగుతున్నాయి. అమావాస్య రోజులు కావడం వల్లా, వీధి దీపాలు యధావిధిగా వెలగక పోవడం వల్లా చీకటి చిక్కగానే వుంది. ఎవ్వరూ లేని ఆ రోడ్డు మీద ఏకాంతంగా నడుస్తున్న నాకు ఏదో తెలియని ఒంటరితనపు గుబులు గుండె నిండా ఆవరించింది. అలాగే బరువుగా కాళ్ళీడుస్తున్నాను. ఇంతలో-

నా పక్క నించి ఎవరో వేగంగా నన్ను దాటుకుంటూ పరుగెత్తేరు. పరికించి చూశాను. ఎవరో స్త్రీ! యవ్వనంలో వుంది. పేదరాలులా ఉంది. భీతావహంగా వెనక్కి తిరిగి చూసింది. క్షణంపాటూ ఆమె కళ్ళు నా చూపుల్తో కలిశాయి. ఒక లిప్తపాటు ఆ కళ్ళల్లో మెరిసిన ధైర్యం మరుక్షణం మాయమయింది. ఆమె వెంటనే తన పరుగు వేగం పెంచింది. మరోక్షణంలో ఆమెని వెంబడిస్తూ వచ్చిన యిద్దరు రౌడీలు నన్ను పట్టించుకోకుండా, ఆమె వెనకాలే దూసుకుపోయారు. ఆ అమ్మాయి మలుపు తిరిగింది. వాళ్ళిద్దరూ ఆమె వెనుకే మలుపు తిరిగారు. నాలో ఏదో తెలియని భయం చోటు చేసుకుంది-

''నేను ఒక్కణ్ణి! వాళ్ళు యిద్దరు! ఆమెని రక్షించాలన్నా నా ఒక్కడి వల్లా కాదు. నేనేమంత బలమయిన వాణ్ణి కాదు. పైగా వాళ్ళిద్దరూ మొరటుగా వున్నారు! తాగి వున్నట్టున్నారు!

అసహాయంగా ఉండి ప్రమాదంలో ఉన్న స్త్రీకి ఏ విధంగానూ సహాయం అందించ లేని నిస్సహాయత నన్ను క్రుంగదీసింది. అశక్తతతోనూ, అవమానంతోనూ, ఆత్మవంచనతోనూ నా దారిన నేను పోబోయాను. కానీ నా కాళ్ళు మాత్రం నెమ్మదిగా అదే మలుపులోకి నన్ను చేరవేశాయి. తొంగి చూశాను. అక్కడంతా చీకటి. లాంతరు చిమ్నీ నిండా దట్టంగా అలుముకున్న మసిలాంటి చీకటి! ఆకారాలు సరిగా తెలియడం లేదు.

కానీ అర్థమవుతున్నదేంటంటే- ఆ వెధవ లిద్దరూ ఆ అమ్మాయి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆమె వాళ్ళిద్దరితోనూ తెగించి పెనుగులాడుతోంది. నేను మరో మనిషి సహాయం కోసం గాభరాగా అటూ యిటూ చూశాను. నిర్మానుష్యం! పిట్ట మనిషి లేడు! వేద్దామనుకున్న కేక నా గొంతులోనే ఆగిపోయింది. అంత ఖంగారులోనూ ఒక్క విషయం గమనింపునకు వచ్చింది. ఆ రౌడీలిద్దరు ఆ అమ్మాయిని క్రిందపడేసిన చోటు! గాంధీ విగ్రహం కింద!


''అర్థరాత్రి ఆడది ఒంటరిగా సంచరించగలిగినరోజే నా దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు''- అన్న మహాత్మాగాంధీగారి విగ్రహం దగ్గర ఇద్దరు మగ పశువులు ఒక స్త్రీని దారుణంగా చెరచబో తున్నారు! నాలో ఏదో ప్రకంపనం మొదలైంది. ఏదో ఒకటి చెయ్యా లి! నేను ఓడిపోతే ఓడి పోవచ్చు గాక! ఆమెని కాపాడే ప్రయత్నం నాకు ఏమైనా అవవ చ్చు కూడా! నేను కాని 'నేను' ఏదో నాలో నిద్రలేచి నట్టయింది. ఒకరక మయిన తెగింపుతో ముందుకు కదులుదా మనుకుం టుండగా-

పాడు చేద్దామని చూశారు! మళ్ళీ ఇలాంటి వెధవపని ఇంకెప్పుడూ చెయ్యరు లెండి.

బట్టలు సర్దుకుని కిందపడి వున్న యిద్దర్నీ చూసి-

''థూ! మీ బతుకులు సెడ! మీ జిమ్మడిపోనూ!'' అని యిద్దరిమీదా కసితీరా ఉమ్మేసి గాంధీతో కలిసి వెళ్ళడానికి సిద్ధమయింది. నేనతన్ని అడిగాను-

''ఈ వేళప్పుడు నువ్విక్కడ ఎలా వున్నావు బాబూ!?'' అతనన్నాడు - ''ఏం చెయ్యడం సార్, కూటికోసం కోటి తిప్పలు. సెకండ్ షో సినిమా వదిలితే జనం వస్తారు కదా, నన్ను గమనించి నాలుగు డబ్బులు వేస్తారని ఆశ. ఈ వెధవలు ఈ చీకట్లో కదలకుండా నిల్చున్న నన్ను చూసి నేను నిజంగానే బొమ్మనను కున్నారు. పోన్లెండి డబ్బులు ఇవాళకాక పోతే రేపు సంపాదించుకోవచ్చు. ఇవాళ ఓ



అంతవరకూ ఆరిపో యిన చీక టికి కారణ మయిన నియాన్ 'వీధిలైటు' ఒక్కసారిగా గప్పున వెలిగింది. ఆ వెలుగులో....

గాంధీ విగ్రహంలో చలనం కలిగింది! నాకు నోట మాట రాక ఆశ్చర్యంతో విగ్రహంలా చేష్టలుడిగి నిలుచుండిపో యాను. గాంధీ విగ్రహం తన చేతిలోని కర్రతో ఆ రౌడీ లిద్దరిలో ఒకడి తలను ఒకే దెబ్బకు బద్దలు కొట్టింది. వాడు ఆ హఠాత్ సంఘటనకు షాక్‌తో నోట్లోంచి చిన్న చప్పుడు కూడా చెయ్యకుండా విరుచుకుపడ్డాడు. రెండో వాడికి ఏం జరిగిందో తెలిసేలోపులో వాడి ముఖం మరో దెబ్బతో పచ్చడి చేశాడు గాంధీ! వాడు వికృతంగా అరుస్తూ కింద కూలబడ్డాడు అరచేతుల్తో ముఖాన్ని కప్పుకుని.

చేష్టలుడిగి నిశ్చేష్టుడై నిల్చున్న నాలో కదలిక కలిగింది. హడావిడిగా గాంధీ విగ్రహం వైపు రెండడుగులు వేశాను. ఆ అమ్మాయి రెండు చేతులూ గాంధీగారి పాదాలమీద ఉన్నాయి. ఇంత లో గాంధీ నన్ను పిలిచాడు-

''రండిసార్! అలా చూస్తూ నిలబడిపోతే ఎలా? దొంగవెధవలు! ఒంటరిగా దొరికిందని ఆడకూతుర్ని

లేమ్మా! లే! నీకేం భయం లేదు-కాస్త మీరు కూడా చెప్పండిసార్! పూర్తిగా భయపడిపోయింది పాపం!''

నియాన్‌లైటు వెలుతురు బాగా ఎక్కువయింది. అప్పుడు గమనించాను.

గాంధీ:- విగ్రహంకాదు, మనిషే! ఒంటికంతా సిల్వర్‌రంగు పులుముకుని అచ్చుగాంధీగారి విగ్రహంలాగా కదలిక లేకుండా గంటలకొద్దీ నిలుచునే పగటి వేషగాడు! అతడు క్రింద పరచిన గోనెపట్టామీది చిల్లర నాణాల్ని ఏరుకుని, చిన్న చేతిసంచిలో వేసుకుని, అమ్మాయిని లేవదీశాడు. నేను కూడా మరికాస్త దగ్గరగా వెళ్ళాను. ఆ పిల్ల ఇంకా భయంనించి పూర్తిగా తేరుకోలేదు. అలాగే లేచి

ఆడపిల్ల మానం కాపాడాను. ఇవాళకది చాలు. వస్తాను సార్! నడవగలమా అమ్మా!'' అని ఆమెతో అనునయంగా అన్నాడు.

''నడవగలను బాబూ! యియ్యాళ మీరే నేకపోతే నా బతుకు ఏటైపోయేదో!'' భోరుమంది ఆమె.

''ఏం జరగలేదు కదమ్మా! మరేం ఫర్వాలేదు. భయపడకు.'' కర్ర తాటించుకుంటూ ఆమెను బయలుదేరదీశాడు గాంధీ. చూస్తున్న నాకు లోపల ఏదో కనువిప్పు కలిగినట్టయింది. వెంటనే అన్నాను.

గాంధీ వేషం వేసి విగ్రహంలా నిలుచున్న సామాన్యుడే ఇంతచేయగలిగితే - ఆరోజున నిజమైన గాంధీగారు భారతీయుల్ని ఎంత మెస్మరైజ్ చేశారో కదా! ★